క్లుప్తంగా

విజేతలకు ప్రశంసాపత్రాల అందజేత



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు కానూరి శ్రీనివాసు

పాలకొల్లు సెంట్రల్: సత్ప్రవర్తన ద్వారా పొందిన విద్య మాత్రమే దేశాభివృద్ధికి దోహదపడుతుందని రాయకుదురు జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కానుకొలను శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక ఎంఎంకే ఎన్ ఎం మునిసిపల్ హైస్కూల్‌లో విద్యా చైతన్య సమాఖ్య ఆధ్వర్యంలో గత నెల మార్చి 10వ తేదీన నిర్వహించిన ప్రతిభాపాటవ పరీక్షల్లో విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కానుకొలను శ్రీనివాసరావు మాట్లాడుతూ చాలా మంది విద్యార్థులు విదేశాల్లో స్థిరపడడానికే మొగ్గు చూపుతున్నారన్నారు. మరో అతిథి పడాల చారిటబుల్ ట్రస్ట్, కాకినాడ అధ్యక్షుడు పడాల సూర్యప్రసాద్ మాట్లాడుతూ విద్యా చైతన్య సమాఖ్య అందించే సేవలు అద్వితీయమని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రతిభా పాటవ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన 38 మంది విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య సభ్యులు తోలేటి గాంధీ, కింజరాపు దుర్గాప్రసాద్, నాగేశ్వరరావు, మంచెం ఉమామహేశ్వరరావు, కనకరాజు, చేగొండి కరుణ కుమార్, దిరిశాల వెంకట ప్రసాద్, కొంతేటి ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రామన్నపాలెంలో ప్రజా ఆశీర్వాద ఎన్నికల ప్రచారం

మొగల్తూరు: మండలంలోని రామన్నపాలెంలో శుక్రవారం ప్రజా ఆశీర్వాద ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కర్రి ఏసుబాబు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. బందారువారిపేట నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

పార్టీ విజయానికి కృషి చేయాలి

వీరవాసరం: బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే పార్టీ ఒక్క వైఎస్సార్ సీపీ మాత్రమేనని జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్ తెలిపారు. మండలంలోని తోలేరు ,పంజా వేమవరం, కొణితివాడ గ్రామాల్లోని ముఖ్య నాయకులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశాల్లో పాల్గొని గురువారం ఆయన మాట్లాడారు. నవరత్నాల పేరుతో అభివృద్ధి, సంక్షేమం పెద్ద ఎత్తున గ్రామాల్లో జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కొనసాగిందన్నారు సమావేశంలో వ్యవసాయ శాఖ సలహా మండలి చైర్మన్ గోలగాని సత్యనారాయణ, అండలూరు సొసైటీ మాజీ అధ్యక్షుడు చవాకుల సత్యనారాయణ మూర్తి ,పంజా జానకి రామయ్య, కోడే అప్పారావు, నాగరాజు వెంకట శ్రీనివాసరాజు, మండపాక రాము, కడలి శ్రీరాములు, పంజా శ్రీనివాసు, పంజా సురేష్ పాల్గొన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్స్‌తో విద్యార్థుల్లో వినూత్న ఆలోచనలు

భీమవరం: విద్యార్థుల్లో వినూత్న ఆలోచన శక్తిని రేకెత్తించేందుకు సైన్స్ ఎగ్జిబిషన్స్ ఎంతగానో దోహదపడతాయని భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ ఎం జగపతిరాజు అన్నారు. కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ప్రజ్ఞ టెక్నికల్ సైన్స్ ఎగ్జిబిషన్ గురువారం ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు నిరంతరం నూతన అన్వేషణలపై దృష్టి సారిస్తేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. గత కొన్నేళ్లగా తమ కళాశాల ఆధ్వర్యంలో ప్రజ్ఞ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నామన్నారు. ఎగ్జిబిషన్‌ను చినఅమిరం, భీమవరం జాన్సీలక్ష్మీబాయి ఉన్నత పాఠశాల, విజ్ఞాన భారతి పాఠశాలల విద్యార్థులు తిలకించారు. కార్యక్రమంలో కేవీ మురళీకృష్ణంరాజు, కె.బ్రహ్మారాజు, వీకె విశ్వనాథరాజు పాల్గొన్నారు.

పింఛన్‌దారులకు చంద్రగ్రహణం

- మండుటెండలో పింఛన్ కోసం వృద్ధుల పాట్లు
- ఎండలోనే పింఛన్ల కోసం సచివాలయాలకు క్యూ





నరసాపురం రూరల్: లక్ష్మణేశ్వరంలో పింఛన్ల పంపిణీ చేస్తున్న తీరును పరిశీలిస్తున్న ఎంపీడీఓ, నడవలేని స్థితిలో పింఛన్ కోసం వెళ్తున్న లబ్ధిదారుడు



పాలకొల్లు సెంట్రల్: సచివాలయంలో పింఛన్‌లు అందిస్తున్న సిబ్బంది

నరసాపురం రూరల్: వలంటీర్ల వ్యవస్థ ద్వారా సజావుగా జరుగుతున్న పింఛన్ల పంపిణీని అడ్డుకున్న టీడీపీ, జనసేన కూటమిపై పింఛన్‌దారులు దుమ్మెత్తి పోస్తున్నారు. వలంటీర్ల వ్యవస్థతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి వస్తున్న మంచి పేరునుచూసి ఓర్వలేని ఆ పార్టీలు మొదటి నుంచి ఆ వ్యవస్థపై లేనిపోని ఆరోపణలు చేస్తూ వస్తున్నారు. అయితే తాజాగా పింఛన్ల పంపిణీని అడ్డుకున్న వైనంతో వారి దుర్బుద్ధిని చూసి పింఛన్‌దారులు మండిపడుతున్నారు. పింఛన్లు సచివాలయాల వద్ద అందిస్తుండడంతో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, నడవలేని స్థితిలో ఉన్న వారు సైతం గురువారం పింఛన్లకోసం నరక యాతన పడ్డారు. ఉదయం నుంచి పింఛన్లను తీసుకునేందుకు గ్రామాల్లో లబ్ధిదారులు చేతి కర్ర సాయంతో కొందరు, సహాయకులను వెంట బెట్టుకుని మరి కొందరు, తమంత తామే ఇబ్బందులు పడుతూ ఇంకొందరు ఇలా నానా యాతన పడుతూ వచ్చిన దృశ్యాలు ఎకకడిక్కడ కనిపించాయి. ఎండ తీవ్రత కూడా అధికంగా ఉండటంతో వారంతా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. అధికారులు సచివాలయాల వద్ద టెంట్‌లు, తాగునీరు, వైద్య శిబిరం ఏర్పాటు చేయడం వంటి సౌకర్యాలు కల్పించినప్పటికీ ఎండ కారణంగా ఇబ్బందులు పడుతూ వచ్చిన లబ్ధిదారులు గతంలో తెలుగుదేశం హయాంలో చంద్రబాబు జన్మభూమి కమిటీల ద్వారా పింఛన్ల పంపిణీ సమయంలో పడిన నరకయాతనను గుర్తుకు తెచ్చుకున్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు సెంట్రల్: నియోజకవర్గంలో పెన్షన్ల పంపిణీ సుమారు 85 శాతం పూర్తిచేశారు. ఎలక్షన్ కమిషనర్‌కు ప్రతిపక్ష పార్టీ టిడిపి ఇచ్చిన పిర్యాదులతో వలంటీర్లను తొలగించడంతో పింఛన్ లబ్ధిదారులు సచివాలయాల వద్దకు వచ్చి పింఛన్లు తీసుకునే దుస్థితి ఏర్పడింది. దాంతో వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు మళ్లీ కష్టాలు మొదలయ్యాయి. గురువారం సచివాలయాల్లో సిబ్బంది పింఛన్ దారులకు ఇబ్బందులు లేకుండా వేగంగా అందజేశారు. రెండు రోజుల్లో పింఛన్లు 85 శాతం పంపిణీ చేశారు. నియోజకవర్గంలో పట్టణంలో 6023 పింఛన్లు ఉండగా రూ. 1.81 కోట్లకు గాను 85 శాతం పంపిణీ చేశారు. పాలకొల్లు మండలంలో 9309 మంది పింఛన్‌లకు రూ. 2.74 కోట్లుకు గాను 85 శాతం, యలమంచిలి మండలంలో 9845 పింఛన్లుకు రూ. 2.98 కోట్లకు గాను 81 శాతం పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. మిగిలినవి దాదాపుగా ఇళ్ల వద్ద వికలాంగులు, మంచం మీద నుండి లేవలేని వృద్ధులు ఉన్నారని శుక్రవారంతో అందరికీ పింఛన్లు అందజేసి నూరు శాతం పూర్తిచేయనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

రెండు కిలోమీటర్లు వెళ్లాల్సి వచ్చింది



నేను కె.బేతపూడి గ్రామం తుమ్మలపల్లి నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న సచివాలయానికి వెళ్లి ప్రయాస పడుతూ పింఛన్ తీసుకోవాల్సి వచ్చింది. ఓ పక్క వృద్ధాప్యం, మరో పక్క అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నాను. నాలాంటి వాళ్లకు పింఛన్లను ఇంటి వద్దే పింఛన్లు ఇస్తుంటే చంద్రబాబు కుట్ర చేయడం సబబు కాదు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే టీడీపీకి తగిన గుణపాఠం చెబుతారు.

– కురమా లలితకుమారి. కె.బేతపూడి

చక్కటి విధానాన్ని వివాదాస్పదం చేశారు



చంద్రబాబు నాయుడు చేసిన పనివల్ల ఈ ఎండల్లో సచివాలయం దగ్గరకు వెళ్లి పింఛన్ తెచ్చుకునే పరిస్థితి నెలకొంది. గతంలో గంటల కొద్దీ క్యూలైన్లో నిలబడి పింఛన్ డబ్బులు తీసుకోవాల్సిన పరిస్థితి మళ్లీ తీసుకువచ్చారు. వలంటీర్లు ప్రతి నెలా 1న వచ్చి పింఛన్లు చక్కగా పింఛన్లు పంపిణీ చేసే విధానాన్ని తప్పుబట్టడం సరికాదు. టీడీపీ నాయకులు రాజకీయ కుట్రలు చేసి ప్రజాసేవ చేసే వలంటీర్లను పక్కకు పెట్టడం దుర్మార్గం.

– చాలాబత్తుల వరలక్ష్మి, మొగల్తూరు

రెండు ఆటోలు మారా



పింఛన్ తీసుకోవడానికి సచివాలయం వద్దకు రావడానికి రెండు ఆటోలు మారాను. మాది పాలకొల్లు రూరల్ పంచాయతీ పరిధిలోని సబ్బేవారిపేట. నేను ఇంటి వద్ద నుంచి పాలకొల్లు యడ్ల బజారు వరకు ఆటోలో వచ్చాను. అక్కడ యాళ్లవానిగరువు సచివాలయం రావడానికి మరో ఆటో ఎక్కి వచ్చాను. మండుటెండలో వచ్చేసరికి నీరసం వచ్చింది. గతంలో వలంటీర్లు ఇంటివద్దకు వచ్చి ఇచ్చేవారు. ఇప్పుడు పడరాని పాట్లు పడుతున్నాం.

– అరిగెల పద్మావతి, వృద్ధురాలు, సబ్బేవారిపేట

అడవిపాలెంలో ఉయ్యాల స్తంభం ప్రారంభోత్సవం



ఉయ్యాల స్తంభ ప్రారంభ పూజలు చేస్తున్న నిర్మాణ దాత కుటుంబసభ్యులు

యలమంచిలి: అడవిపాలెం గ్రామదేవత కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన ఉయ్యాల స్తంభాలను గురువారం ప్రారంభించారు. ఆలయ అర్చకులు సుదర్శనం శ్రీనివాసాచార్యులు బ్రహ్మత్వంలో నిర్మాణ దాత కుటుంబ సభ్యులు బొక్కా గోపాలం - గంగమ్మ, బొక్కా సత్యనారాయణ-సత్యవతి, నాగరాజు ప్రారంభ పూజలు చేశారు. అదే విధంగా వంశపారంపర్య ధర్మకర్త సమర్పిస్తున్న బంగారు నేత్రాలను శుక్రవారం అమ్మవారికి అలంకరిస్తామని ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు చెప్పారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి అమృతాభిషేకం, సామూహిక కుంకుమార్చన చేస్తామని వివరించారు.

నవోదయకు మొగల్తూరు విద్యార్థిని ఎంపిక



చంద్రిక

మొగల్తూరు: ఇటీవల నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్షలో మొగల్తూరు పంచాయతీ గుంటపల్లవపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థిని బొక్కా చంద్రిక ఎంపికైంది. తమ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న చంద్రికతో పాటు మొగల్తూరు మండలం నుండి సుమారు 100 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరు కాగా చంద్రిక మాత్రమే ఎంపికైందని హెచ్ఎం పెంకే త్రినాథరావు తెలిపారు. సోమవారం వెల్లడైన ఫలితాల్లో చంద్రిక పేరు ఉండడంతో గురువారం పాఠశాల వద్ద ఆమెను అభినందించారు.

పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు

భీమవరం: పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత తెలిపారు. జిల్లాలోని డీఎస్పీలు, సీఐ, ఎస్ఐలతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా అంకితభావంతో పని చేద్దామన్నారు. చెడునడత కలిగిన వారిని బైండోవర్ చేసి, వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ఎన్నికల నియమ నిబంధనలు అనుగుణంగా ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలింగ్ కేంద్రాలను అధికారులు సందర్శించి, అక్కడ తగిన భద్రతా ఏర్పాట్లపై చర్యలు తీసుకోవాలన్నారు. గత ఎన్నికలలో జరిగిన నేరాలను సమీక్షించి ఆయా ప్రాంతాల్లో పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు, పశ్చిమ గోదావరి జిల్లా అదనపు ఎస్పీ ఎ.టి.వి రవికుమార్, డీఎస్పీలు డి.ఎస్.ఆర్.వి.ఎస్.ఎన్ మూర్తి, వి.నారాయణ స్వామి రెడ్డి, డీఎస్పీ జి.శ్రీనివాస రావు, ఎం.సత్యనారాయణ, ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కాపవరంలో గుడాల గోపి ఎన్నికల ప్రచారం

పాలకొల్లు అర్బన్: మండలంలోని కాపవరంలో శుక్రవారం ఉదయం ఎనిమిది గంటల నుంచి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. వైఎస్సార్ సీపీ అధిక సంఖ్యలో ప్రచారంలో పాల్గొనాలని కోరారు.

నేడు పాలకొల్లులో బైక్ ర్యాలీ

పాలకొల్లు అర్బన్: బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం 8గంటలకు పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద నుంచి గాంధీ బొమ్మల సెంటర్ వరకు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జేసీఎస్ జిల్లా కన్వీనర్ ఖండవల్లి వాసు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ముందుగా వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ముందుగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి గుడాల గోపి పూలమాల వేసి నివాళులర్పిస్తారని వివరించారు. అనంతరం మోటార్ సైకిల్ ర్యాలీగా గాంధీబొమ్మల సెంటర్‌కు చేరుకుని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తాని పేర్కొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రానికి మేలు



ఎల్బీచర్ల గ్రామంలో ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న దృశ్యం



ఎల్బీచర్ల గ్రామంలో ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తోనే మన రాష్ట్రానికి మేలు జరుగుతోందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. గురువారం నరసాపురం మండలంలోని ఎల్బీచర్ల గ్రామంలో గడప గడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గత రాత్రి ఇదే గ్రామంలో పల్లెనిద్ర చేసిన ఆయన వేకువజామునే వాకింగ్ చేస్తూ గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రచారం నిర్వహించారు. అందరినీ పలుకరిస్తూనే తమ ప్రభుత్వాన్ని ఎందుకు మళ్లీ గెలిపించాలో? వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో పలు చోట్ల ఆయన మాట్లాడుతూ రాజకీయాలు, కులాలు, మతాలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రతి ఓటరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో ఒక పక్క సంక్షేమాన్ని, మరోపక్క అభివృద్ధిని అందించి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుంచిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనని, పార్టీలకతీతంగా, పారదర్శకంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకై క ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అని అన్నారు. హామీలను అమలు చేయడంతో పాటు ప్రతి గ్రామంలో సంక్షేమంతోపాటు అభివృద్ధిని కూడా అందించామన్నారు. అవినీతికి తావులేకుండా సంక్షేమ పాలనను అందించిన ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించాలన్నారు. కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమాని నాగరాజు, జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, సర్పంచ్ యమునా భానుమూర్తి, ఎంపీటీసీ సభ్యులు సంగాని భవానీ, మెంటు మస్తాన్, దొంగ మురళీకృష్ణ, పల్లికొండ ధర్మారావు, గుంపుల సునీల్‌కుమార్, బొడ్డు ఆశిష్ కుమార్, సంగాని లక్ష్మణస్వామి, కంచర్ల రామకృష్ణ, సంగాని వడ్డికాసులు, రాట్నాల రాము, కడలి రామకృష్ణ, కడలి శ్రీనివాసరావు, పెదపట్నం శ్రీనివాస్, అయ్యగారి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సామాజిక న్యాయం



పెనుగొండలో ప్రచారం నిర్వహిస్తున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

పెనుగొండ: బడగు, బలహీన, దళితుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రాముఖ్యత నిచ్చి సామాజిక న్యాయం పాటించిన ఏకైక ముఖ్యమంత్రి అని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. గురువారం పెనుగొండలోని శ్రీరామ్ నగర్, వడలి గ్రామాల్లో పార్లమెంటు అభ్యర్థి గూడూరి ఉమాబాల , అసెంబ్లీ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజులకు మద్దతుగా విస్తృత ప్రచారం నిర్వహించారు. బీసీలను గతంలో టీడీపీ ఓటు బ్యాంకుగానే చూసిందని, వారికి ఏనాడు న్యాయం చేయలేదన్నారు. పదవులు, సంక్షేమం ఉన్నత వర్గాలకు కేటాయించి బీసీలను అణగదొక్కేవారన్నారు. నేడు సీఎం జగన్ బీసీలను ఓటు బ్యాంకుగా కాకుండా, బ్యాక్ బోన్‌గా చూస్తున్నారన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాలను బీసీలకు కేటాయించడంతో పాటు, నరసాపురం పార్లమెంటు పరిధిలో రెండు అసెంబ్లీ స్థానాలను బీసీలకు కేటాయించి నిబద్ధతను చాటుకున్నారన్నారు. ఎన్నికల్లోనే కాకుండా ముందుగానే జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బీసీలకు కేటాయించిందన్నారు. అదేవిధంగా ఎమ్మెల్సీ సైతం కేటాయించిన చరిత్ర ఉందన్నారు. టీడీపీ మాత్రం బీసీలను గాలికొదిలేసి, ఇంకా మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తుందని విమర్శించారు. చంద్రబాబు మాటలను ఎవరూ నమ్మవద్దన్నారు. ఆచంట నియోజకవర్గంలో శ్రీరంగనాథరాజు చేసిన అభివృద్ధికి మరోసారి పట్టం కట్టాలన్నారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులనే గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు నక్కా పద్మావతి, పంచాయతీ సభ్యుడు ఆదిరెడ్డి సన్యాసిరావు, పార్టీ నాయకులు నౌడు దుర్గారావు, మండల సత్యనారాయణ, వర్రి సన్యాసిరావు, నౌడు అంజి, చేవూరి శ్రీను, కోళ్ల అప్పారావు, కుసుమే నాగేశ్వరావు, తిక్కిరెడ్డి పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వడలిలో సత్కారం

వడలి గ్రామ దేవత మందాలమ్మను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆమెను ఘనంగా సత్కరించారు.

సంక్షేమం కొనసాగాలంటే జగనన్నే రావాలి



నేరేడుమిల్లిలో పర్యటిస్తున్న వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)



నేరేడుమిల్లిలో వృద్ధురాలికి ప్రచార కరపత్రాన్ని అందిస్తున్న పాలకొల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

యలమంచిలి: రాష్ట్రంలో ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలన్నీ కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా పట్టం కట్టాలని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) కోరారు. మండలంలోని నేరేడుమిల్లి గ్రామంలో గురువారం మధ్యాహ్నం నుంచి ఆయన తన భార్య మంగతాయారు, కుమారుడు సాయి బాలాజీలతో కలసి ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించారు. రాబోయే ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్‌కు చాలా కీలకమన్నారు. మన బిడ్డల భవిష్యత్ బాగుపడాలంటే జగనన్న ఎన్నికల గుర్తు ఫ్యాన్‌పై రెండు ఓట్లు వేసి ఎంపీగా గూడూరి ఉమాబాలను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని గోపి కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పెన్మెత్స వాణి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పెన్మెత్స జలదుర్గ వరప్రసాదరాజు (బుజ్జి రాజు), డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువూరి కుమార దత్తాత్రేయవర్మ, జేసీఎస్ నియోజకవర్గ కన్వీనర్ ఉచ్చుల స్టాలిన్, సర్పంచ్‌ల చాంబర్ మండల అధ్యక్షులు వల్లభ సాయి వెంకట నరసింహారావు, పార్టీ నాయకులు పెన్మెత్స నరసింహరాజు (పూనా బుజ్జి), జల్లి నాగేశ్వరరావు, దండు గణేష్, ముంగర మణికుమార్, బొక్కా రంగారావు, బొక్కా లచ్చియ్య, పలివెల రత్నంరాజు, వినుకొండ రవి, జవదాల సువర్ణరాజు, విప్పర్తి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురంలో రామాలయం నిర్మాణానికి శంకుస్థాపన



వెంకటాపురంలో రామాలయం నిర్మాణానికి శంకుస్థాపన గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

పాలకొల్లు అర్బన్: మండలంలోని వెంకటాపురంలో టీటీడీ నిధులు రూ.10లక్షలతో నిర్మించనున్న శ్రీరామాలయం పనులకు గురువారం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) భూమి పూజ చేశారు. టీటీడీ సభ్యుడు మేకా శేషుబాబు ఈ నిధులు విడుదలకు కృషి చేశారు. భూమిపూజలో శేషుబాబు పాల్గొని కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద పెన్మెత్స వివేక్‌వర్మ, మండల పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత చిట్టూరి ఏడుకొండలు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పరసా సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేటలో....

కొత్తపేట పంచాయతీ పరిధిలోని గుబాలగుంటలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వరసిద్ధి వినాయకుని ఆలయ శంకుస్థాపనలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు పాల్గొని కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కవురు భారతి, వైఎస్సార్ సీపీ నాయకులు కవురు భాస్కరరావు, కవురు గాంధీ, వర్ధినీడి విజయ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక ఆరోగ్యం మెరుగు

పోడూరు: క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందుతుందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి అన్నారు. మట్టపర్రు గ్రామంలో గురువారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వాలీబాల్, క్రికెట్, కబడ్డీ వంటి క్రీడాపోటీలు నిర్వహించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుబ్బల సత్యనారాయణ, గ్రామకమిటీ అధ్యక్షుడు కొల్లాబత్తుల రవికుమార్, కుసుమె సుభాకర్, నేలపాటి రత్నంరాజు, చెల్లబోయిన శ్రీను, దొమ్మేటి సాయి, వేంద్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.